కేటీఆర్‌కు జ్వరం.. కరీంనగర్ సభకు దూరం

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): సభలు, సమావేశాలతో ఇటీవల తీరికలేకుండా గడిపిన బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ రెండు రోజులుగా తీవ్రమైన జ్వరం, ఫ్లూ లక్షణాలతో బాధపడుతున్నారు. మూడు రోజుల క్రితం కామారెడ్డిలో జరిగిన సమావేశానికి హాజరైన కేటీఆర్ ఆ తర్వాత జ్వరంతో అస్వస్థతకు గురయ్యారు. ఇప్పటికీ ఇంకా పూర్తిగా కోలుకోకపోవడంతో మంగళవారం కరీంనగర్‌లో జరిగిన బీఆర్ఎస్ భారీ బహిరంగసభకు దూరమయ్యారు. వైద్యుల సూచనతో ఇంటి వద్దే చికిత్స తీసుకుంటున్నారు. ఒకటి రెండురోజుల్లో ఆయన పూర్తిగా కోలుకుంటారని వైద్యులు తెలిపారు.

వినోద్‌ను గెలిపించుకుంటేనే అభివృద్ధి

2001లో ఇదే ఎస్సారార్ కళాశాల వేదికగా కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించి విజయం సాధించిన్రు. ఇప్పుడు ఇదే వేదికగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి మరోసారి బీఆర్ఎస్ సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నరు. కేసీఆర్ అడుగు పెట్టగానే ఈ నేల పులకరించింది. బండి సంజయ్‌కి.. వినోద్‌కుమార్‌కు చాలా వ్యత్యాసం ఉన్నది. వినోద్‌కుమార్‌ను గెలిపించుకుంటేనే కరీంనగర్ అభివృద్ధి జరుగుతుంది.

– గంగుల కమలాకర్, ఎమ్మెల్యే, కరీంనగర్

ఎమ్మెల్యే గంగుల నివాసానికి కేసీఆర్

కరీంనగర్ కార్పొరేషన్, మార్చి 12: కరీంనగర్‌లోని కదనభేరి సభ కోసం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సాయంత్రం 5.35 గంటలకు శాతవాహన యూనివర్సిటీలోని హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా నగరంలోని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసానికి వెళ్లారు. అక్కడే టీ, స్నాక్స్ స్వీకరించారు.

కరీంనగర్ కదన భేరి సభలో కేరింతలు



కదన భేరి సభలో కేసీఆర్ మాట్లాడుతుండగా ఉత్సాహంతో మీసాలు మెలేస్తున్న రైతులు

కేసీఆర్ కదన 'గర్జన'

గులాబీ జెండాయే తెలంగాణకు రక్ష • కాంగ్రెస్, బీజేపీలకు అల్టిమేటం జారీ

కరీంనగర్ గడ్డ నుంచి ఉద్వేగ ప్రసంగం • మళ్లీ ఉద్యమభాష.. ఉర్రూతలూగిన జనం

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): కరీంనగర్ మరోసారి కదనశంఖం పూరించింది. ఎస్సారార్ కాలేజీ మైదానం బీఆర్ఎస్ పార్టీకి పునరుత్తేజాన్ని ఇచ్చింది. జై తెలంగాణ అంటూ పిడికిళ్లు మళ్లీ లేచాయి. గులాబీ దళపతి కేసీఆర్ తిరిగి ఉద్యమ సూరీడయ్యారు. కాంగ్రెస్, బీజేపీలపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై చండప్రచండమయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ రెండూ తెలంగాణకు తీరని అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ దశలో బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు రక్ష అని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ పార్టీని కొందరు స్వార్థపరులు వీడితే నష్టమేమీ లేదని కరాఖండిగా చెప్పారు. 'కరీంనగర్ మట్టినే బొట్టుగా పెట్టుకొని ముందుకెళ్లిన.. తెలంగాణ లేదు ఏమీ లేదు.. పనై అయిపోయింది.. అని హేళన చేస్తే కేంద్ర మంత్రి పదవిని, ఎంపీ పదవిని నేలకేసి కొట్టి రారా నా కొడుకా.. అని సవాల్ చేస్తే మీరే నన్ను ముందుకు నడిపిన్రు. ఇప్పుడదే ఎస్సారార్ కాలేజీ గడ్డ మీద నిలబడి మీ బిడ్డగా చెప్తున్న. తెలంగాణకు గులాబీ జెండాయే నిజమైన రక్షణ' అని కేసీఆర్ అన్నప్పుడు సభాప్రాంగణమంతా జై తెలంగాణ నినాదంతో ప్రతిధ్వనించింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఎందుకు గెలిపించాలో కేసీఆర్ వివరించారు. గులాబీ సైనికులు ఊరూరా ఏం చేయాలో దిశానిర్దేశం చేశారు.

కేసీఆర్‌లో ఉద్యమసూరీడు దర్శనం

దశాబ్దం తరువాత కేసీఆర్‌లో ఉద్యమసూరీడు దర్శనమిచ్చారు. 'మాయ మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రైతుబంధు రూ.15 వేలు ఇస్తామన్నారు. పెండ్లి చేసుకుంటే కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం అని ఇట్లా 420 హామీలు ఇచ్చారు. కానీ, రైతుబంధు ఇయ్యాలని అడిగితే రైతులను చెప్పుతో కొడ్తా అని మంత్రే అంటడు. ముఖ్యమంత్రి అయితే మానవబాంబు అయితా, పేగులు మెడలో వేసుకుంటా.. తొక్కుతా అంటడు.. ఇదేనా ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి మాట్లాడే భాష' అని ఆయన ప్రశ్నించారు. 'నేనూ మాట్లాడిన ఉద్యమ సమయంలో తెలంగాణకు సమైక్య పాలకులు చేసిన అన్యాయానికి దద్దమ్మలు.. నన్నాసులు అని తిట్టిన.. కానీ, పదేండ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఏనాడూ ఇటువంటి భాష మాట్లాడలేదు. తెలంగాణ గౌరవాన్ని కాపాడిన.. అని చెప్పుకొచ్చారు. కొత్త రాష్ట్రం ఏర్పడ్డ తరువాత అంతా దోసుకుపోయిన్రు. ఇక్కడేం మిగలలేదు. లంకెబిందెలు లేవు అన్నానా? అని ఉదహరిస్తూనే ఎవడన్నా లంకెబిందెల కోసం ముఖ్యమంత్రి అయితడా? అని సీఎం రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పాలకులకు ప్రభుత్వాన్ని నడిపే సోయే లేదని చెప్పారు. తమకన్నా ఎక్కువ మంచిపనులు చేసి ప్రజల మెప్పు పొందాలే కానీ అదేపనిగా కేసీఆర్‌ను తిట్టుకుంటూ పోతే ఫాయిదా ఏమీ ఉండదని హితబోధ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి కరీంనగర్ గడ్డతో తనకున్న పోరుబంధాన్ని కేసీఆర్ గుర్తుచేసుకున్నప్పుడల్లా ఎస్సారార్ కాలేజీ మైదానం జై తెలంగాణ.. జై కేసీఆర్.. నినాదాలతో మార్మోగింది.

గులాబీ శ్రేణుల్లో నయా జోష్

కరీంనగర్ కదనభేరి సభ.. బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా శ్రేణులకే కాకుండా సమస్త గులాబీ శ్రేణుల్లో నయాజోష్ తెచ్చింది. దాదాపు పదేండ్లపాటు అధికారంలో ఉండి ప్రత్యర్థి పార్టీల నాయకులు తమపై ఎన్ని అవాకులు, చెవాకులు పేలినా బాధ్యతాయుత స్థానంలో ఉన్నవాళ్లం బాధ్యతగా మెలగాలని హితవు చెప్పి తమనోళ్లను మూయించారే కానీ తమపై నిందలు వేస్తున్న వారిని పల్లెత్తు మాట అననీయలేదని కానీ, ఆ అవాంతరాలు కేసీఆర్ ఉగ్రరూపంతో తొలగిపోయాయని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. తాము అధికారంలో ఉన్నప్పుడు అకారణంగా తప్పుడు ప్రచారం చేసినా ఊరుకున్నామే కానీ, పల్లెత్తు మాట అనలేదని బీఆర్ఎస్ హయాన్ని గుర్తుచేసుకుంటున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో పోలీసుల అతిని కేసీఆర్ తనదైన భాషలో నిలదీసిన తీరుపై గులాబీ శ్రేణులకు కొండంత బలాన్ని ఇచ్చాయన్న ప్రతిస్పందన రాష్ట్రవ్యాప్తంగా వ్యక్తమవుతున్నది. 'పోలీసు సోదరులారా అనవసరమైన కేసులు పెట్టకండి.. పోలీసులకు రాజకీయాలతో ఏం పని? అధికారం ఎవడికి శాశ్వతం కాదు. పదేండ్లు మేము అధికారంలో ఉన్నప్పుడు మా మీద అనేక కుక్కలు మొరిగినాయి. ఎవరి పాపాన వారు పోతారని వదిలేశాం. ఆనాడు మేము పోలీసులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలు చేస్తే ఒక్క కాంగ్రెస్ వాళ్లు మిగిలేవారా?' అని కేసీఆర్ నిప్పులు చెరిగారు. 'చాణ్నాళ్లకు కేసీఆర్ మళ్లా నిప్పులు దుంకిచ్రిండ్రు.. ఇగ కాంగ్రెస్.. బీజేపీ ఖేల్ ఖతం' అని కేసీఆర్ ప్రసంగం తరువాత జనం నుంచి ప్రతిస్పందన వినిపించింది. అలాగే బీఆర్ఎస్ పార్టీని వీడేవారి గురించి ఏమాత్రం పట్టించుకోవాల్సిన పనిలేదని, స్వార్థపరులు నలుగురు పోతే పార్టీకి ఏమీ కాదని కేసీఆర్ అంటున్నప్పుడు పెద్దపెట్టున 'అవును.. అవునూ' అంటూ సభికుల నుంచి తామున్నామనే స్పష్టమైన అభయాన్ని కేసీఆర్‌కు రావడం విశేషం.

గొంగడేసి గజ్జెకట్టిన రసమయి

మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సుదీర్ఘ కాలం తరువాత ధూంధాం.. చేసిండు. కరీంనగర్ కదనభేరి సభ సాక్షిగా రసమయి తన మాట, పాటతో ఉర్రూతలూగించారు. కాంగ్రెస్, బీజేపీపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఎండుతున్న పంటలు.. మొగులెక్కుతున్న ఎవుసం, కరెంట్ కోతలు, కాలిపోతున్న మోటర్లపై రసమయి ఉద్యమ కాలం నాటి గళాన్ని మళ్లీ ఆవిష్కరించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిన అవశ్యకతను తన ఆటాపాటల ద్వారా వివరించారు. అలాగే 'ఎవనిపాలైందిరో తెలంగాణ.. ఎవడే లుతున్నడురో తెలంగాణ పాట'తో ఏపూరి సోమన్న ఇలా.. మొత్తంగా సుదీర్ఘకాలం తరువాత బీఆర్ఎస్ సభ తిరిగి ఉద్యమకాలం నాటి ఉద్వేగాన్ని రగిలించడం విశేషం.

కరీంనగర్ కదనభేరి సైడ్‌లైట్స్

కరీంనగర్ కార్పొరేషన్/కమాన్‌చౌరస్తా/కలెక్టరేట్/తెలంగాణచౌక్, మార్చి 12: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హెలికాప్టర్‌లో సాయంత్రం 5.35 గంటలకు కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌లో దిగారు. ఆయన వెంట స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూడా ఉన్నారు.

హెలిప్యాడ్ వద్ద కేసీఆర్‌కు కరీంనగర్ లోక్‌సభ ఎంపీ అభ్యర్థి బీ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావు, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి స్వాగతం పలికారు.

సాయంత్రం 6.39 గంటలకు సభా వేదికపైకి కేసీఆర్ చేరుకోగా, సభా ప్రాంగణమంతా 'జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో మార్మోగింది.

రైతులను చెప్పులతో కొట్టాలని ఓ మంత్రి మాట్లాడుతున్నారని, మరి రైతుల చెప్పులు అంతకన్నా గట్టిగా ఉంటయా? లేదా? అని కేసీఆర్ అన్నప్పుడు ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది

ఈ సారి ఎన్నికల్లో వినోద్‌కుమార్‌ను ఏం చేద్దాం? అని కేసీఆర్ అడిగితే 'గెలిపిస్తాం' అంటూ ప్రజలు ఒక్కపెట్టున నినదించారు.

ఒక్క నవోదయ విద్యాలయం కూడా తీసుకురాని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలన్నప్పుడు 'అవసరం లేదు' అని ప్రజలు బదులిచ్చారు.

బీఆర్ఎస్ నేత వినోద్‌కుమార్‌కు, బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కి పోలిక ఉందా? అన్నప్పుడు సభ చప్పట్లతో మార్మోగింది.

కేసీఆర్ ఉన్నప్పుడు ఒక ఎకరం అయినా పంట ఎండిందా? అని అనగానే.. 'లేదు' అంటూ జనం ప్రభంజనంలా నినదించారు. మరి ఇప్పుడు ఏం రోగం వచ్చిందంటే? 'కాంగ్రెస్ వచ్చింది' అంటూ ముక్తకంఠంతో చెప్పారు.

రైతులకు కాంగ్రెస్ పంటల బోనస్ ఇస్తామని అన్నది? వానకాలం పంటకు వచ్చిందా? అంటే లేదు.. అని బదులిచ్చారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన దానిని త్వరలోనే టీవీల్లో చెబుతా.. అని అన్నప్పుడు ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది.

ఈ ఎన్నికల్లో గెలిచి ఉంటే ఇప్పటికే దేశంలో అగ్గిపెట్టే వాళ్లమని కేసీఆర్ అన్నప్పుడు సభికులు సందడి చేశారు.

బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో పోస్టులు పెడితే పోలీసులు బెదిరిస్తున్నారని, వారికి రాజకీయాలు ఎందుకంటూ? కేసీఆర్ అన్నప్పుడు ప్రజలు ఈలలు వేశారు.

తాము కూడా ఇలాగే పోలీసులతో దౌర్జన్యాలు చేయిస్తే కాంగ్రెస్ నాయకులు మిగిలేవారా? అని ప్రశ్నించినప్పుడూ విశేష స్పందన వచ్చింది.

వేదికపై కేసీఆర్‌కు రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు గదను బహూకరించారు

సభకు చొప్పదండి, సిరిసిల్ల, హుస్నాబాద్, వేములవాడ నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు.

ఈద్గా వద్ద ఏర్పాటుచేసిన పార్కింగ్ స్థలం బస్సులు, లారీలు, ఆటోలతో నిండిపోయింది. జ్యోతినగర్, నందిని స్కూల్ వీధుల్లో సైతం వాహనాలను నిలిపారు.

డప్పుచప్పుళ్ల నడుమ నృత్యాలు చేస్తూ, పలు ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు ఉత్సాహంగా సభాస్థలికి ర్యాలీలుగా చేరుకున్నారు.

సభ ప్రారంభానికి ముందు కళాకారులు మాటపాటలతో ప్రజలను హోరెత్తించారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కాంగ్రెస్, బీజేపీలను విమర్శిస్తూ సాగించిన పాటలకు ప్రజల నుంచి భారీగా స్పందన వచ్చింది.

కరీంనగర్‌కు బండి ఏం తెచ్చాడు..?

- 1000 కోట్లతో కరీంనగర్ స్మార్ట్‌సిటీని సాధించా
- 106 సార్లు పార్లమెంట్‌లో మాట్లాడా
- కదనభేరిలో మాజీ ఎంపీ వినోద్

మాట్లాడుతున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): కరీంనగర్ ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన 2014 నుంచి 2019 వరకు 106 సార్లు నియోజకవర్గ, తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో మాట్లాడానని మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్‌కుమార్ చెప్పారు. కొందరు రాష్ట్రంలో కాంగ్రెస్ ఉంది.. కేంద్రంలో బీజేపీ ఉంది.. బీఆర్ఎస్ ఎందుకు అంటున్నారని, పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు ఇప్పుడే ఎక్కువగా అవసరం ఉంటుందని అన్నారు. కరీంనగర్‌లో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ కదనభేరిలో వినోద్‌కుమార్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పార్లమెంట్‌లో గులాబీ జెండా ఉండాలని చెప్పారు. ఏడు మండలాలను ఏపీలో కలిపినందుకు 2014లో మొదటిరోజు పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేశామని గుర్తుచేశారు. కేసీఆర్ సూచనల మేరకు అప్పటి కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడితో మాట్లాడి కరీంనగర్ స్మార్ట్‌సిటీని సాధించామని చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి బండి సంజయ్ ఐదు రూపాయలు కూడా తీసుకరాలేదని విమర్శించారు. స్మార్ట్‌సిటీ ద్వారా తాను రూ.1000 కోట్లు తీసుకవచ్చానని చెప్పారు. కరీంనగర్‌కు రైలును సాధించామని, ఐదు జాతీయ రహదారులు మంజూరు చేయించానని తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గంలో ఎన్నో పనులు చేశానని, తనకు ఎందుకు ఓటు వెయ్యరని వినోద్‌కుమార్ ప్రశ్నించారు. త్రిపుల్ ఐటీ గురించి ఒక్కరోజు కూడా బండి మాట్లాడలేదన్నారు. ఒక్క నవోదయ విద్యాలయాన్ని కూడా సాధించలేదని అన్నారు.ఎమ్మెల్యేగా ఓడిపోయినవారు ఎంపీగా పోటీ చేస్తారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఓడిపోయాను కాబట్టి సానుభూతితో ఓటు వేయాలని కొందరు అడుగుతున్నారని బండి సంజయ్‌ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి మధ్య తేడాను గ్రామాల్లో చర్చించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలు మళ్లీ మార్పు జరగాలని కోరుకుంటున్నారని, కేసీఆర్ సీఎంగా ఉండాలని ఆశిస్తున్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లాతో సహా రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రయోజనాలకు బీఆర్ఎస్ ఎంపీలు ఉండాలి

తెలంగాణ ప్రయోజనాలను కాపాడలంటే బీఆర్ఎస్ ఎంపీలు ఉంటేనే సాధ్యం అవుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. పవిత్ర లక్ష్యం కోసం 2001లో ఇదే గడ్డ నుంచి సింహగర్జన పేరుతో సభ నిర్వహించామని, తెలంగాణ సాధించామని గుర్తుచేశారు. మళ్లీ ఇదే గడ్డ మీద కేసీఆర్ అడుగుపెట్టగానే నేలంతా పులకించిపోయిందని అన్నారు. గొప్ప గొప్ప పథకాలను కరీంనగర్ నుంచే ప్రారంభించామని అన్నారు. పది సంతవత్సరాలు రాష్ట్రం సుభిక్షంగా ఉందని చెప్పారు. తెలంగాణ రాకముందు పార్లమెంట్‌లో మన వాయిస్ వినిపించే నాయకుడు లేడని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ కోసం మాట్లాడే అవకాశం లేదని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీగా మరోసారి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.

ప్రజలే కాంగ్రెస్ గేట్లు బద్దలు కొడతారు

- కేసీఆర్ సీఎంగా ఉంటే కరువొచ్చేది కాదు
- ఇవాళ్టికీ కాళేశ్వరంలో 4వేల క్యూసెక్కుల నీటి లభ్యత: మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, మార్చి 12 (నమస్తే తెలంగాణ): హామీలు అమలు చేయకపోతే ప్రజలే కాంగ్రెస్ గేట్లు బద్దలు కొట్టేలా ఉన్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జీ జగదీశ్‌రెడ్డి హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎమ్మెల్యేలను కొనేందుకు గేట్లు తెరవడం కాదు, ఎండుతున్న పంటలను కాపాడేందుకు నాగార్జునసాగర్, శ్రీశైలం, కాళేశ్వరం గేట్లు ఎత్తాలని సూచించారు. గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందన్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై సూర్యాపేటలో ఆయన తీవ్రస్థాయిలో స్పందించారు. ఎమ్మెల్యేలను కొనాలనే సోయి తప్ప ప్రజల కష్టాలపై కాంగ్రెస్‌కు పట్టింపు లేదని మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే కరువొచ్చేది కాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా దమ్ముంటే సాగునీరు ఇవ్వాలని హితవు పలికారు. కుంగిన మేడిగడ్డ పిల్లర్లకు, నీళ్లు ఎత్తి పోసుకోవడానికి సంబంధం లేదని, ఇవాళ్టికి కూడా కాళేశ్వరంలో నాలుగు వేల క్యూసెక్కుల నీటి లభ్యత ఉన్నదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలు తమ కర్ణాటక మిత్రులతో మాట్లాడి కృష్ణా నది నుంచి పది టీఎంసీల నీటిని తెప్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణమ్మ పాల్గొన్నారు.

డీఎస్పీ ప్రణీత్ రావు అరెస్ట్..?

ఖైరతాబాద్, మార్చి12 : ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్రాంచ్ డీఎస్పీ డీ ప్రణీత్ రావును పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. చట్టవిరుద్ధంగా ఫోన్ ట్యాపింగ్‌తో పాటు ఆధారాలను ధ్వంసం చేశారని దర్యాప్తులో తేలడంతో నాన్ బెయిలబుల్ కేసు నమోదైంది. ఈ కేసులో ప్రణీత్‌రావును సిరిసిల్లలో అరెస్ట్ చేసి విచారణ నిమిత్తం పంజాగుట్ట పీఎస్‌కు తరలించినట్లు తెలిసింది.

స్థాపితం: 20-12-1957 వ్యాపార ప్రారంభం: 17-04-1958
హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్
RBI Licence No. RPCD(H) Coop.6/05.08.03/2011-12
నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్-500001 (ఆ.నం.21603)
సర్వసభ్య సమావేశపు నోటీసు
తేది.22-03-2024 శుక్రవారము రోజున ఉదయం గం॥ 11:30 ని॥లకు హైదరాబాద్ జిల్లా సహకార బ్యాంకు లి., బ్యాంకు యొక్క సర్వసభ్య సమావేశము ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్, రాజేంద్రనగర్, హైదరాబాద్ నందు నిర్వహించుటకు నిర్ణయించడమైనది. కావున, బ్యాంకులో సభ్యత్వము గల సభ్యులెల్లరు తప్పక హాజరు కావలయునని కోరడమైనది.
తేది: 11-03-2024 సం/-
స్థలము: హైదరాబాద్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి

అనంత్‌హెగ్డేను బీజేపీ నుంచి బహిష్కరించాలి

- మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ మాదిగ

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): రాజ్యాంగం మారుస్తామంటూ వ్యాఖ్యానించిన ఎంపీ అనంత్‌హెగ్డేను బీజేపీ నుంచి బహిష్కరించాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్‌మాదిగ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాజ్యాంగం జోలికొస్తే చూస్తూ ఊరుకోబోమని పేర్కొన్నారు. గతంలో కూడా హెగ్డే కేంద్ర మంత్రి హోదాలో ఇలాంటి వాఖ్యలే చేసినప్పటికీ ఆనాడు కూడా అతనిపై బీజేపీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఆయనపై బీజేపీ వ్యవహరిస్తున్న మెతక వైఖరికి కారణం ఆయనను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్టుగానే భావించాల్సి వస్తుందన్నారు. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను చిన్నపీటపై కూర్చోబెట్టి సీఎం ఇతర మంత్రులు అవమానించారని సునీల్‌మాదిగ ఆరోపించారు. దళితులను అవమానించడమే కాంగ్రెస్ పార్టీ నైజమా, భట్టికి లేని హోదా మంత్రులు కోమటిరెడ్డికి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎక్కడిదని ప్రశ్నించారు.

ఓటుబ్యాంకు రాజకీయాలకు భయపడం

- కాంగ్రెస్ అవినీతికి పాల్పడింది
- మోదీ పాలనలో అవినీతి లేదు
- సీఏఏతోఏ ఒక్కరి పౌరసత్వంపోదు
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): ఓటు బ్యాంకు రాజకీయాలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ భయపడుతాయని, అందుకే ఎప్పుడూ ఎంఐఎం పక్షాన నిలబడతాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. బీజేపీ ఓటుబ్యాంకుకు భయపడే పార్టీ కాదని చెప్పారు. అమిత్‌షా మంగళవారం హైదరాబాద్‌లో పర్యటించారు. చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం సోషల్ మీడియా వారియర్లతో సమావేశమయ్యారు. ఆ తర్వాత ఎల్బీస్టేడియంలో పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. చివరగా ఓ ప్రైవేట్ హోటల్‌లో పార్టీ ముఖ్యనేతలతో భేటీ అయ్యారు. విభేదాలను పక్కనపెట్టి పనిచేయాలని సూచించారు. ఆయా సందర్భాల్లో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు మేలు చేయదని అన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉండగా 2జీ, కామన్వెల్త్ గేమ్స్ సహా అనేక రంగాల్లో అవినీతికి పాల్పడిందని విమర్శించారు. ఇది నిజమో కాదో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీ పాలనపై విపక్షాలు 50 పైసల అవినీతి ఆరోపణలు కూడా చేయలేవని అన్నారు. కాంగ్రెస్ హయాంలో పాకిస్థాన్ నుంచి రోజూ మిలిటెంట్లు మన దేశంలోకి చొరబడేవారని విమర్శించారు. గత పదేండ్లలో రెండు సార్లు దేశంలోకి చొరబడి పేలుళ్లకు పాల్పడితే మన సైన్యం పాకిస్థాన్‌లోకి చొచ్చుకువెళ్లి బుద్ధి చెప్పిందని గుర్తుచేశారు. పౌరసత్వ సవరణ చట్టంతో దేశంలోని ఏ ఒక్క పౌరుడికి నష్టం కలగదని చెప్పారు. ఇది పౌరసత్వం ఇచ్చే చట్టమే తప్ప తీసేసే చట్టం కాదని స్పష్టం చేశారు. ఒవైసీ, ఖర్గే కావాలనే అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణాలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రాజెక్టులను ప్రజలకు వివరించాలని నేతలు, కార్యకర్తలకు సూచించారు. మోదీ హయాంలోనే చంద్రుడి దక్షిణ ధృవంపై మనదేశ ల్యాండర్ దిగిందని చెప్పారు. వందేండ్ల స్వతంత్ర దినోత్సవంనాటికి దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలిపేందుకు అందరూ కష్టపడి పనిచేయాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ అభ్యర్థులు, ఇతర నేతలు పాల్గొన్నారు.

90% మంది మహిళల్లో విటమిన్-డీ లోపం

- బాడీ పెయిన్స్, ఎముకల నొప్పులు
- అపోలో, హాల్లిక్స్ అధ్యయనంలో వెల్లడి

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 12(నమస్తే తెలంగాణ): 90శాతం మంది మహిళల్లో విటమిన్-డీ లోపం ఉన్నట్టు అపోలో డయాగ్నోస్టిక్స్, హాల్లిక్స్ సంస్థలు నిర్వహించిన అధ్యయనంలో తేలింది. గృహిణులకు 30 మిల్లీగ్రాముల కంటే తక్కువ పరిమాణంలో విటమిన్-డీ మాత్రమే అందుతున్నట్టు తేలింది. దేశవ్యాప్తంగా నగరాల్లో నివసించే మహిళల్లో 80 శాతం మందిలో విటమిన్ డీ లోపాన్ని గుర్తించారు.

సూర్యరశ్మితో విటమిన్-డీ

కేవలం 40 శాతం సూర్యరశ్మి పడినా శరీరానికి కావాల్సినంత పరిమాణంలో విటమిన్-డీ ఉత్పత్తి అవుతుందని పరిశోధ